విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 160 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-

## జార్ఖండ్ మహారాష్ట్రలో అధికారం యధాతథం




- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
- జార్ఖండ్ లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

న్యూఢిల్లీ,

మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ

-మిగతా 3 లో



## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

-మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు

హైదరాబాద్,

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో

-మిగతా 3 లో




## ఒకే రోజున గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్

హైదరాబాద్,

తెలంగాణ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీస్ పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు పరీక్ష నిర్వహిస్తోంది. ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16న పరీక్ష నిర్వహించనున్నారు.

-మిగతా 3 లో

# కొడంగల్ అభివృద్ధి నా బాధ్యత

- యువత, మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యం
- నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెడతానా?
- కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం
- భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తాం
- వామపక్ష నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎంకు లెఫ్ట్ పార్టీల నేతల వినతి



హైదరాబాద్

కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదనీ, ఇండిస్ట్రీయల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అన్నారు. యువత, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడమే తన ఉద్దేశమని వివరించారు. సొంత నియోజకవర్గ ప్రజలను తానెందుకు ఇబ్బంది పెడతానని

-మిగతా 3 లో



## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

హైదరాబాద్,

ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహారాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా ॱ

-మిగతా 3 లో



## వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం


- తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
- అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
- రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం

వయనాడ్,

కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ..

-మిగతా 3 లో

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్



- సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్
- ఈ నెల 27న ఖాతాల్లో జమ
- సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి

హైదరాబాద్,

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24

-మిగతా 3 లో

# జైల్లో ఉన్న రైతుల కుటుంబాలు భయపడొద్దు



- మీ వెనుక కేసీఆర్ ఉన్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చర్లపల్లి జైలులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి పరామర్శ

చర్లపల్లి

"మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డికి, చేయని తప్పునకు జైల్లో ఉన్న 30 మంది అమాయక రైతుల కుటుంబాలకు ఒకటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది" అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం చర్లపల్లి జైలులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేద, గిరిజన, బలహీనవర్గాల రైతుల తరపున పోరాటం

-మిగతా 3 లో

## జమ్మూలో యాత్రికుల బస్సు బోల్తా..

తొమ్మిది మందికి గాయాలు




జమ్మూ,
జమ్మూలో రోడ్డు ప్రమాదం సంభవించింది. శనివారం నాడు జమ్మూ కాశ్మీర్‌లోని కత్రాలో యాత్రికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడడంతో తొమ్మిది మంది గాయపడ్డారు. శ్రీ మాతా వైష్ణోదేవి ఆలయం నుంచి యాత్రికులతో కత్రా నుంచి జమ్మూ వెళ్తున్న బస్సు..కత్రాలోని దోమైల్ సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో తొమ్మిది మందికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని.. క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

-ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు



అమరావతి,
దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, నంద్యాల, పశ్చిమ గోదావరి, పల్నాడు, కోనసీమ, అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. హైదరాబాద్‌లో రాత్రి పూట చలి మరింతగా పెరగనుంది. అయితే, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. పశ్చిమ-వాయువ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలోని నవంబర్ 25న వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 2 రోజుల్లో తమిళనాడు-శ్రీలంక తీరాలు వైపు వెళ్లే అవకాశం ఉందని పేర్కొంది.. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేసింది..

## మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు

న్యూఢిల్లీ,
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా



ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతోన్నకులగణన సర్వే

-జనగాం, ములుగు జిల్లాలలో వంద శాతం సర్వే పూర్తి



హైదరాబాద్,
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,16,41,017 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు 1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది. జనగాం, ములుగు జిల్లాలలో ఇప్పటికే వంద శాతం సర్వే పూర్తయింది. మెదక్, నల్గొండ జిల్లాలో 99.9 శాతంతో పూర్తి కావొస్తుంది. మిగతా 23 జిల్లాలలో జోగుళాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట 90 శాతం పైగా సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలో కూడా 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. అదేవిధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 75.1 శాతం సర్వే పూర్తయింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసీ) పరిధిలో కూడా సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. జిహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటివరకు 16,37,563 నివాసాలు సర్వే పూర్తిచేశారు.. ఇప్పటివరకు 65.4 శాతం పూర్తియినట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో మొదటినుంచి ఎన్నో అనుమానాలు విమర్శలు ఉన్నా.. ఈ కార్యక్రమం సజావుగా సాగుతోంది. అయితే.. కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా ప్రైవేటు వ్యక్తులు కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని దీనివల్ల ప్రజల సమాచారంపై భద్రత ఎక్కడుందని ప్రచారం సాగింది. మరికొన్ని చోట్ల సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన పత్రాలు రోడ్డుమీద పడేసిన సంఘటనలు.. మరోచోట ఎన్యుమరేటర్లు ఫిల్ చేసిన అప్లికేషన్స్ రోడ్డు మీద పడిసిన ఘటనలు, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి.. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వం అనుకున్నట్టు ఈనెలాఖరులోపు సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ఓ ప్రణాళికతో ముందుకు సాగుతోంది..

# అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు




న్యూఢిల్లీ,
ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ జోరు

అక్టోబర్ లో 20 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు



హైదరాబాద్,
హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది. అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది.


హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్ లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 - 2024 ప్రథమార్థంతో పోల్చితే 2024 - 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

## సంపాదకీయం

# అదానీ అవినీతి


మోడీకి అత్యంత ప్రియతముడు, అచిర కాలంలోనే అపర కుబేరుడైన గౌతమ్ అదానీ వ్యాపార సామ్రాజ్యాన్ని ఒక భారీ సంక్షోభం చుట్టుముట్టింది. అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్)లు సివిల్ సెక్యూరిటీల మోసంపై మోపబడిన అభియోగాలపై చేసిన విచారణలో సోలార్ కాంట్రాక్ట్‌ల కోసం ప్రభుత్వ అధికారులకు రూ. 2,200 కోట్లకు పైగా చెల్లించినట్టు తేలింది. ఇరవైయేండ్లలో రూ. 15వేల కోట్ల పన్ను అనంతర లాభాలను ఆర్జిస్తుందని అంచనా వేయబడిన రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టులను పొందేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ నేరారోపణలో భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2,200 కోట్లకు పైగా లంచాలు చెల్లించడం, పెట్టుబడిదారులకు, బ్యాంకులకు అబద్ధాలు చెప్పి అనేక బిలియన్ల డాలర్లను సమీకరించడం, న్యాయాన్ని అడ్డుకోవడం వంటి ఆరోపణలు న్యాయని డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్ లిసా మిల్లర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లంచం కేసును క్లుప్తంగా ఇలా వివరించవచ్చు అదానీ గ్రూప్‌కు చెందిన గ్రీన్ ఎనర్జీ కంపెనీ అమెరికన్ స్టాక్ మార్కెట్లలో లిస్టు అయిన మారిషస్‌కు చెందిన అజూర్ పవర్ అనే కంపెనీతో భాగస్వామిగా ఉంది. భారతదేశంలో సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులను నిర్మించాలనే ప్రణాళికతో అమెరికన్ పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించి, వారి నుండి రూ. 25వేల కోట్లు సేకరించింది. అయితే, సోలార్ విద్యుత్తు ఖరీదైనది కావటంతో ఏ ప్రభుత్వమూ దానిని కొనుగోలు చేయడానికి ఇష్టపడలేదు. దానితో భారతదేశంలో సౌరశక్తి ఒప్పందాలను పొందడంలో సమస్యలు తలెత్తాయి. ఆ సమస్యను పరిష్కరించడానికి భారతదేశంలో రాజకీయ నాయకులకు, బ్యూరోక్రాట్లకు రూ. 2,200 కోట్లు లంచంగా ఇచ్చారు. ఈ నగదు అమెరికన్ పెట్టుబడిదారుల నుండి సేకరించిన నిధుల నుండి వచ్చింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. కార్పొరేట్ రంగంలో కుంభకోణాలను అరికట్టేందుకు 1977లో ఫారిన్ కరప్ట్ ప్రాక్టిసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఏ) పేరిట అమెరికా ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం అమెరికా పెట్టుబడిదారుల ప్రమేయం వున్న, అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీలలో నమోదైన విదేశీ కంపెనీలు లంచం ఇవ్వటం, ఇస్తామని ఆశ చూపటం, ప్రభుత్వాధినేతలకు, అధికారులకు లంచం ఇవ్వటం నేరం. సోలార్ విద్యుత్తు కోసం నిధులను సేకరించిన అదానీ గ్రీన్ ఎనర్జీ, న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదైన అజూర్ పవర్ సహజంగానే ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. ఈ కేసును అమెరికా ప్రభుత్వ నేరపరిశోధక సంస్థ ఎఫ్‌బిఐ, మార్కెట్ రెగ్యులేటర్ సెక్ దర్యాప్తు చేసినప్పుడు భారతదేశంలో లంచాలు ఇచ్చినట్టు, అమెరికన్ పెట్టుబడిదారులను మోసం చేసినట్టు తేలింది. దానితో అమెరికన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కి చెందిన గ్రాండ్ జ్యూరీ గౌతమ్ అదానీకి, మరో ఏడుగురికి వ్యతిరేకంగా అభియోగాలను దాఖలు చేసి, వారెంట్‌ను జారీ చేసింది. రెండేండ్లుగా కొనసాగుతున్న ఈ దర్యాప్తులో అదానీ భారతదేశ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీని తప్పుదారి పట్టించారని కూడా వెల్లడైంది. ఈ కుంభకోణంలో భాగం ఇచ్చిన లంచంలో సింహ భాగం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రికి చేరినట్టు అమెరికన్ ప్రభుత్వ సంస్థల విచారణలో వెల్లడైంది. గౌతమ్ అదానీ జగన్‌ను స్వయంగా రెండు, మూడు సార్లు కలవడం జరిగిందని, అలా కలిసిన తర్వాత రూ. 1750 కోట్లు లంచంగా ఇవ్వటానికి అంగీకారం కుదిరాకే ఒప్పందాలు ఖరారయ్యాయని అదానీ గ్రూపు కంపెనీల అంతర్గత సందేశాలలో వివరణలు ఉన్నట్టు విచారణలో తేలింది. 2023 ప్రారంభంలో వెలువడిన హిండెన్‌బర్గ్ పరిశోధన నివేదిక కంటే తాజా సంక్షోభం ప్రభావం తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ గురువారం అత్యంత ముఖ్యమైన నష్టాన్ని చవిచూసింది. మార్కెట్ ప్రారంభమైన కొద్దిసేపటికే రూ. 61వేల కోట్లు లేదా దాని విలువలో 20 శాతం నష్టపోయింది. గ్రూప్ మొత్తం నష్టాలు రూ. 2.60 లక్షల కోట్లకు చేరుకున్నాయి. కెన్యా దేశం అదానీతో చేసుకున్న వ్యాపార ఒప్పందాలన్నీ రద్దు చేసుకుంది. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున, అదానీ గ్రూపుపై మోపబడిన నేరారోపణలకు మోడీ ప్రభుత్వం సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. అదానీ గ్రూపు యాజ మాన్యంలో ఓడరేవులు, విమానాశ్రయాలు, విద్యుత్, సిమెంట్ తో సహా అనేక రంగాలు ఉన్నాయి. ఈ పరిశ్రమలకు సంబం ధించిన నియంత్రణాధికారులందరూ ఇప్పుడు లేవనెత్తిన ఆరోపణలను పారదర్శకంగా, ఒక నిర్ణీత సమయంలో పరిశోధించాల్సిన అవసరం ఉంది. భారతీయ మార్కెట్లను అణగదొక్కడానికి ఇది ఒక ”అంతర్జాతీయ కుట్ర”లో భాగమని బీజేపీ ప్రతినిధి చేసిన వాదన ఎవ్వరినీ ఒప్పించజాలదు. ఇటువంటి వాదన భారత ప్రజల సాధారణ జ్ఞానాన్ని అవమా నించడానికే పనికివస్తుంది. అత్యంత ప్రియతమ స్నేహితుడి లంచావ తరంపై మోడీ తప్పించుకోవడం ఇప్పుడు సాధ్యం కాదు. ఆదానీని వెంటనే అరెస్టు చేయకపోతే, ఆ అవినీతిలో ప్రభుత్వమూ భాగస్వామి అయినట్లే.

# మూడవ ప్రపంచ యుద్ధం మొదలైందా!




ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా రెడ్ లైన్‌ని అమెరికా దాటింది. రష్యా భూభాగంలోకి దీర్ఘ శ్రేణి క్షిపణి ప్రయోగించేలా ఉక్రెయిన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. పంచాయితీని పరాకాష్టకు చేర్చింది. ఉక్రెయిన్ ఇప్పటికే ఈ తరహా క్షిపణులను రష్యా భూభాగంలోకి ప్రయోగిస్తోంది. దీనికి రష్యా స్పందన ఎలా ఉండబోతోందనేదే ఇప్పుడు ప్రశ్న. తాజా పరిణామాలతో సంక్షోభం మరింత ముదిరి యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికా.. దాని పశ్చిమ మిత్రులు తాను గీసిన గీత దాటితే అణ్వస్త్ర ప్రయోగానికి కూడా వెనకాడనని రష్యా అధినేత పుతిన్ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, పశ్చిమ దేశాలు ఈ హెచ్చరికలను పెడచెవిన పెడుతూ వచ్చాయి. శాంతి స్థాపనకు చిత్తశుద్ధితో ప్రయత్నించక పోగా ...ఉక్రెయిన్ కు విచ్చలవిడిగా మిలటరీ సాయం అందిస్తూ ఉక్రెయిన్ ప్రజలను మరింతగా నిప్పుల కొలిమిలోకి తోస్తున్నాయి. బైడెన్ సర్కారు తాజా నిర్ణయానికి స్పందనగా పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిన దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. అదే సమయంలో కీవ్ దళాలు రష్యా ప్రధాన భూభాగంపై క్షిపణులతో దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా మాస్కో దాడి చేయవచ్చనే భయంతో కీవ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని ఖాళీ చేసింది. ఈనేపథ్యంలోనే రష్యా గురువారం ఉక్రెయిన్‌పై సరికొత్త క్షిపణితో దాడి చేసింది. ఈ కొత్త బాలిస్టిక్ క్షిపణిని ఒరేష్నిక్ అని పిలుస్తున్నారు. ఇది హైపర్‌సోనిక్ మీడియం-రేంజ్ బాలిస్టిక్ మిసైల్. ధ్వని వేగం కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో ఇది ప్రయాణిస్తుంది..దీనిని అడ్డుకోవటం దాదాపు అసాధ్యం. దీని రేంజ్ 5,000 కి.మీ. ఇది యూరప్ తో పాటు అమెరికా పశ్చిమ తీరాన్ని తాకగలదు. యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్ తమ క్షిపణులతో రష్యా ప్రధాన భూభాగంపై దాడి చేయడానికి ఉక్రెయిన్‌ను అనుమతించటం ద్వారా ఈ యుద్ధం ప్రపంచ సంక్షోభానికి దారితీస్తోందన్నారు పుతిన్. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా పొరుగునున్న యూరప్ దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు తమ ప్రజలకు సూచించాయి. అయితే, అమెరికా కొత్త అధ్యక్షుడు కొలువుదీరటానికి కేవలం కొన్ని వారాల ముందు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఉక్రెయిన్ పట్ల అమెరికా ప్రాధాన్యత తగ్గుతుంది. ఈలోగా, యుద్ధ తీవ్రతను మరింత పెంచి రష్యాపై ఒత్తిడి తేవాలనేది బైడెన్ ప్రభుత్వం ప్లాన్ లా అనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిణామాలు యుద్దాన్ని ఎటువైపు తీసుకువెళతాయో ఎవరూ చెప్పలేరు. కొందరైతే, ఇప్పటికే మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైందని అంటున్నారు. ప్రపంచం వాస్తవానికి మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టిందని ఉక్రెయిన్ మిలటరీ మాజీ చీఫ్, బ్రిటన్ రాయబారి వలేరీ జులుజ్నీ ప్రకటించారు. రష్యా ఉత్తర కొరియా దళాలను, ఇరాన్ ఆయుధాల వినియోగాన్ని జులుజ్ని ప్రత్యేకంగా ప్రస్తావించారాయన. ఉక్రెయిన్ యుద్ధం దాని ప్రాంతీయ సరిహద్దులను దాటిందని చెప్పారు. ఇక తన భద్రతకు నాటో నుంచి ముప్పు ఏర్పడినపుడు రష్యా అణ్వాయుధాను ఆశ్రయించటం అనివార్యం అవుతుంది. అమెరికా, పశ్చిమ దేశాలు పుతిన్ ను ఆ దిశగా నడిపిస్తున్నాయి. ఇప్పటికే రష్యా అణుదాడులకు సంసిద్ధమవుతోంది. అయితే ఇప్పటికిప్పుడు పుతిన్ అణు మీట నొక్కుతాడని అనుకోలేము. రాబోవు రోజులలో ఉక్రెయిన్ దాడుల తీవ్రత, జరిగే నష్టంపై రష్యా స్పందన ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా... ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టం మాత్రం తప్పదు. అమెరికాతో శతృత్వం ప్రమాదకరం... కానీ అమెరికాతో స్నేహం ప్రాణాంతకం.. అని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింజర్ అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి!!

# వీరి దోస్తీ భారత్‌కు మేలు చేసేనా?





డోనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన నాయకుడు మాత్రమే. ఆయన అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టేందుకు ఇంకా ఏడు వారాల వ్యవధి ఉంది. అయితేనేం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి చోటా విద్యావంతుల మాటా మంతీ, సామాన్యుల పిచ్చా పాటీ అంతా ఆయన గురించే సుమా! మరీ ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ రెండో రాకడ ప్రపంచం మీద, నిర్దిష్ట దేశం మీద, ఇంకా చెప్పాలంటే మీ పట్టణం మీద, మీ సొంత ఉద్యోగం మీద, మన జీవితాలతో సంబంధమున్న ప్రతి వ్యవహారం మీద ఎలాంటి ప్రభావం చూపనున్నదనేదే అందరి ఉత్కంఠ. అమెరికా అధ్యక్ష ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత మార్కెట్ సూచీలు అధో ముఖంలో ఉన్నాయి. నవంబర్ 5న సెన్సెక్స్ 78, 782 పాయింట్లకు ఎగబాకింది. రూపాయి-డాలర్ మారకం రేటు రూ. 84.11. ఈ వ్యాసాన్ని నేను రాస్తుండగా, సెన్సెక్స్ శుక్రవారం నాడు 77,156 పాయింట్లకు ఎగబాకింది. రూపాయి%-%డాలర్ మారకం రేటు రూ. 84.50. ఆర్థిక వ్యవహారాలలో డోనాల్డ్ ట్రంప్ ప్రధాన విశ్వాసాలు ఏమిటో చూద్దాం. ఆయన ఒక వ్యాపారవాది. అధిక సుంకాలు మాత్రమే అమెరికా ప్రయోజనాలను కాపాడగలుగుతాయని గట్టిగా నమ్మే వాణిజ్య దక్షుడు. దిగుమతి చేసుకునే సరుకులపై, ముఖ్యంగా చైనా ఉత్పత్తులపై గరిష్ఠ సుంకాలు విధిస్తానని ఆయన పదే పదే హెచ్చరించారు. అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో చైనాతో అమెరికా వాణిజ్య లోటు: 2021లో 352 బిలియన్ డాలర్లుబీ 2022లో 382 బిలియన్ డాలర్లు, 2023లో 279 బిలియన్ డాలర్లు, 2024 (సెప్టెంబర్ వరకు)లో 217 బిలియన్ డాలర్లు. అమెరికాలోని సంపన్న వర్గాల వారికి చైనా సరుకులు, వస్త్రోత్పత్తులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, యంత్రాలు మొదలైనవి అవసరం. మరి రాబోయే ట్రంప్ ప్రభుత్వం చైనా నుంచి దిగుమతులపై అధిక సుంకాలు విధిస్తే అమెరికన్ పరిశ్రమలు, వినియోగదారులకు ఖర్చులు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన వడ్డీ రేటు (మన ఆర్బీఐ విధించే రెపో రేటు లాంటిది)ను పెంచుతుంది. అమెరికా నిర్ణయాలు ఏవైనా చైనా తన కార్మిక శ్రేణుల ఉద్యోగాలను నిలబెట్టేందుకు సరుకుల ఉత్పత్తిని కొనసాగిస్తుంది. అమెరికా అధిక సుంకాల కారణంగా చైనా తన ఉత్పత్తులను ఇతర దేశాలకు తక్కువ ధరకు ఎగుమతి చేయడం అనివార్యమవుతుంది. మన ప్రభుత్వం ఇప్పటికే దేశంలోకి చైనా ఉత్పత్తుల వెల్లువను నిరోధించేందుకు రెండుసార్లు గరిష్ఠ స్థాయిలో యాంటీ డంపింగ్ సుంకాలను విధించింది. చర్యకు ప్రతి చర్య ఉంటుంది కదా. అమెరికా అధిక సుంకాలకు దీటుగా చైనా, ఇతర దేశాలు కూడా గరిష్ఠ సుంకాలు తప్పక విధిస్తాయి. ఇది ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం. ద్రవ్యలోటును అదుపు చేయడం గురించి భారత్ తదితర దేశాలలో హైరానా పడినంతగా అమెరికాలో ఎవరూ ఆందోళన చెందరు. కారణమేమిటి? అమెరికా తన ద్రవ్యలోటును సులభంగా భర్తీ చేసుకోగలుగుతుంది. చైనాతో సహా పలు దేశాలు అమెరికా ట్రెజరీ బాండ్స్ (అమెరికా ప్రభుత్వం జారీ చేసే కోశాగార పత్రాలు) కొనుగోలు చేస్తుండడం వల్ల అమెరికాకు అవసరమైన నిధులు సమృద్ధిగా లభిస్తాయి. అమెరికా జాతీయ రుణం (21,000 బిలియన్ డాలర్లు)లో చైనాకు 1170 బిలియన్ డాలర్లపై చైనాకు స్వామ్యం ఉన్నది. అమెరికా ద్రవ్యలోటు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. పర్యవసానంగా అధిక వడ్డీ రేట్లు పెట్టుబడి ప్రవాహాన్ని వెనక్కి మళ్లిస్తుంది. భారత్ లాంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి పెట్టుబడులు తరలిపోతాయి. శక్తిమంతమైన డాలర్‌తో, రూపాయి విలువ పడిపోతుంది. అమెరికా నుంచి తరలిపోయిన ఫ్యాక్టరీలను వెనక్కి తీసుకువస్తానని డోనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేశారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను అమెరికాలోనే నెలకొల్పేందుకై ఆయన పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇచ్చే అవకాశం ఎంతైనా ఉన్నది. ఇది జరిగినప్పుడు అమెరికాకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మందగిస్తాయి. అయినా అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను విదేశాలలోనే ఉంచడం జరిగితే సాంకేతికతల ఎగుమతిపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ వెనుకాడరు. ట్రంప్ తన మొదటి పాలనా కాలంలో అమెరికా సరుకులపై భారత్ అధిక సుంకాలు విధిస్తుందని, 'కరెన్సీ మేనిప్యులేటర్ (రూపాయి విలువను కృత్రిమంగా తగ్గించేందుకు ద్రవ్య విధానాన్ని ఉపయోగించుకునే దేశం)గా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మరి డోనాల్డ్ ట్రంప్%- నరేంద్ర మోదీ మధ్య 'దోస్తీ' ఇప్పుడు భారత్ పట్ల ట్రంప్ తన నిక్కచ్చి వైఖరిని సడలించేందుకు తోడ్పడుతుందా లేదా అనేది ఒక చర్చించాల్సిన ప్రశ్న. మరొక విషమ సమస్య అక్రమ వలసలు. అమెరికా సమాజంలోని నిరుద్యోగిత, పెచ్చరిల్లుతున్న నేరాలు, మాదక ద్రవ్యాలు మొదలైన సమస్యలు అన్నిటికీ అక్రమ వలసలే కారణమని ట్రంప్ నిందిస్తున్నారు. అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి 100 రోజుల్లో పది లక్షల మంది అక్రమ వలసదారులను బలవంతంగా వెనక్కి పంపించివేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. చట్టవిరుద్ధంగా అమెరికాలో ఉంటున్న విదేశీయులను వెనక్కి పంపించే బాధ్యతను, వలసలను తీవ్రంగా వ్యతిరేకించే టామ్ హొమాన్‌కు అప్పగించారు. ఎంత మంది భారతీయులను భారత్‌కు పంపించివేస్తారనేది ఇంకా కచ్చితంగా తెలియదు. ఎంతో కొంత మందిని తప్పక బహిష్కరిస్తారు. అయితే ఆ చర్య భారత్%-%అమెరికా సంబంధాలను ఏదో ఒక మేరకు ప్రతికూలంగా ప్రభావితం చేయడం ఖాయం. హెచ్ 1 బి1 వీసాల నిబంధనలను ట్రంప్ మరింత కఠినతరం చేసే అవకాశమున్నది. మెరుగైన వృత్తి నిపుణులయిన భారతీయులు మరింతగా అమెరికాకు రావాలని అంతిమంగా అమెరికా పౌరులు కావాలని అమెరికన్ విశ్వవిద్యాలయాలు, ఆరోగ్య భద్రతా వ్యవస్థలు ప్రగాఢంగా కోరుకుంటున్నాయి. అయినా ట్రంప్ తన విధానాలకు దృఢంగా కట్టుబడి ఉంటే, అలాగే అమెరికా యాజమాన్యాలు కూడా భారతీయ వృత్తి నిపుణులను స్వాగతించాలన్న దృఢ వైఖరిని కొనసాగిస్తే ఒక ప్రబల ప్రతిబంధకాన్ని ఒక మహాశక్తి ఎదుర్కోవడమే అవుతుంది. చమురు, ఔషధోత్పత్తి రంగాలపై ట్రంప్ పాలన పెను ప్రభావాన్ని చూపడం ఖాయం. ఇంధన మంత్రిగా క్రిస్ రైట్‌ను ట్రంప్ ప్రతిపాదించారు.

# సామాన్యులకు, చిన్న సంస్థలకు కూడా ఆర్బిట్రేషన్ -మీడియేషన్ సేవలు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్‌లో ప్రారంభమైన కామన్వెల్త్ ఆర్బిట్రేషన్–మీడియేషన్ సదస్సు 2024 లో పాల్గొని ప్రసంగించారు. మధ్యవర్తిత్వం నెరపడం ద్వారా సమస్యల పరిష్కారానికి ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (IAMC) చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. చర్చలు, సంప్రదింపులు, మధ్యవర్తిత్వం వల్ల వివాదాలు వీలైనంత తొందరగా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. అందుకు కృషి చేస్తున్న IAMC సేవలు గ్లోబల్ ఇన్వెస్టర్స్,పెద్ద పారిశ్రామిక వేత్తలకే పరిమితం కాకుండా సామాన్యులకు కూడా అందుబాటులోకి రావాలని సీఎం కోరారు. ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ మూలస్తంభమని, అయితే భారీ సంఖ్యలో పేరుకుపోతున్న పెండింగ్ కేసులు న్యాయవ్యవస్థకు సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించి వేగంగా, సమర్థవంతంగా కేసుల




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమని చెప్పారు. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణమని అన్నారు. ఫ్యూచర్ సిటీ,ఏఐ సిటీ వంటి కొత్త ప్రణాళికలతో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని, సాఫ్ట్‌వేర్,ఫార్మా,లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్,బయో టెక్నాలజీ పరిశ్రమలకు హైదరాబాద్ పవర్ హబ్‌గా ప్రపంచ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గారు ప్రధాన ప్రసంగం చేశారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే,శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏహెచ్ఎండీ నవాజ్ , కామన్వెల్త్ లాయర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ డాక్టర్ పీటర్ డి. మేనార్డ్ కేసీతో పాటు న్యాయ రంగానికి చెందిన అనేకమంది ప్రముఖులు సదస్సుకు హాజరయ్యారు.

**–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలి.

**–రైతు పండించిన పంట కు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి.**
**–రైతును మోసం చేస్తున్న దాలరులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.**
**–అకాలవర్షాలకు తడిసిన పత్తి, వరి, మొక్కజొన్నలు, ఇతరపంటలన్నిటిని ప్రభుత్వమే msp ధరకే కొనుగోలు చెయ్యాలి.**
**–లేనియెడల రైతులను ఐక్యం చెసి వారి సమస్యల పరిస్కారం కై ఉద్యమిస్తాం.**
**–పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, కల్పనల డిమాండ్.**



చర్ల:ప్రజా స్వేచ్ఛ
మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో శనివారం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మరో జిల్లా నాయకురాలు కల్పన లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలని రైతుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో వేగవంతం చేయాలని వారు అన్నారు. వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని వారు కోరారు. తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని అకాల వర్షాలకు తడిసిన పత్తి వరి మిర్చి మొక్కజొన్నలు ప్రభుత్వం ఎంఎస్పి ధరలకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా తార్పాలెన్ లను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని చేయాలని రైతు భరోసా ఖరీఫ్ రబీ కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వెయ్యాలని దొడ్డు సన్న ధాన్యాలతో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని పసుపు, మిర్చి, చెరుకుకు, ఎంఎస్పీ ధరలు ప్రకటించాలని అన్నారు. 58 సంవత్సరాలు నిండిన రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు బీమా పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని ధరణి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేని ఎడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమస్యలన్నీటి పరిష్కారం కై రైతు సంగం ఆధ్వర్యంలో మండలాల్లో, డివిజన్లో, జిల్లా కేంద్రాలలో, కార్యక్రమాలు కొనసాగడం జరుగుతుందని వారు తెలిపారు. అందులో భాగంగానే అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం చర్ల మండల నాయకులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని శనివారం చర్ల స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సిమిడి సుజాత, సాయన్న, చుక్కన్నా, మండల నాయకులు పూజారి సామ్రాజ్యం, మెహముద, నరసింహ, చెన్నం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం జోన్ నారాయణ లో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు

వనస్థలిపురం ప్రజా స్వేచ్ఛ
వనస్థలిపురం జోన్ నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను నారాయణ ప్రీమియర్ లీగ్ అనే పేరుతో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ముఖ్యఅతిథి గా విచ్చేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుకా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు అత్యున్నతమైన అకడమిక్ కరిక్యులంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో–కరిక్యులర్ యాక్టివిటీస్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గౌరవ అతిథిగా వచ్చిన విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం




నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. వనస్థలిపురం జోన్ ఏ.జి.ఎం. రవీంద్రబాబు మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్ కు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఈటీలకు, వైస్- ప్రిన్సిపల్స్ కు, ప్రిన్సిపల్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఎంతో వేడుకగా జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో ప్రిన్సిపల్స్ అనూ సింగ్, రవి కుమార్, బాబ్జీ, నౌషీన్ ఫాతిమా, మాధవి, లావణ్య రెడ్డి,రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగ అధ్యక్షులు ,అకడమిక్ డీన్స్, కో–ఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ మరియు అధ్యక్షులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్,టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరుగురు డిఇఒల బదిలీలు

**–మధ్యాహ్నభోజనం కలుషితం ఎఫెక్ట్..**
**–ప్రొసిడింగ్స్ జారీచేసిన పాఠశాల విద్య డైరెక్టర్**

ప్రజా స్వేచ్ఛ రాష్ట్రంలోని 6 జిల్లాలకి జిల్లావిద్యాశాఖాధికారుల(డీఈవో)ను మారుస్తూ పాఠశాల విద్య శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరుగురు డీఈవోలను బదలీ చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ప్రొసిడింగ్స్ జారీ చేశారు. జగిత్యాల జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ విధులు నిర్వహిస్తున్న బి జగన్మోహన్ రెడ్డిని రాజన్న సిరిసిల్ల డీఈవోగా బదలీ చేశారు. జనగాం జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ విధులు నిర్వహిస్తున్న రామును జగిత్యాల జిల్లా డీఈవోగా రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ విధులు నిర్వహిస్తున్న ఏ రమేష్ కుమార్ని నాగర్ కర్నూల్ జిల్లాకు, జనగాం జిల్లా డీఈవో ఆఫీసులో అసిస్టెంట్ డైరక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం రమేష్ ను జనగాం జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ బాధ్యతలు అప్పగించారు. నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులును నారాయణపేట్ డీఈవోగా అలాగే గద్వాల జిల్లా డిఇఒగా అదనపు బాధ్యలు అప్పగించారు. వారితోపాటు నారా యణపేట్ జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ విధులు నిర్వహిస్తున్న అబద్దుల్ ఘనీని వనపర్తి జిల్లా డీఈవోగా ఎఫ్ఎసీ విధులు అప్పగిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి ప్రొసిడింగ్స్ జారీ చేశారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకంలో కలుషిత ఆహారం ఉండటంతో విద్యార్థులు అస్వస్థతకి గురవుతున్నారు. కొందరు విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురైన ఘటనలు గత రెండు మూడు రోజుల్లో రెండు మూడు ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో డీఈవోల ఎఫ్ఏసీ బాధ్యతల్లో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. కొందరు డీఈవోలు ఇటువంటి విషయంలో అప్రమత్తంగా ఉండకపోవడంతో ఘటనలు జరుగుతున్నాయనే భావనతో పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధి కారులు ఈ చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది.




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# 25న బీసీల సమరభేరి..!!

**జనగణనలో కులగణన చేపట్టాలి**
**బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



హైదరాబాద్,నవంబర్ 23 :
ప్రజా స్వేచ్ఛ
జనగణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ 25న రవీంద్రభారతి వేదికగా బీసీల సమరభేరి సదస్సు నిర్వహించనున్నట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేరోజులో బిల్లు పెట్టి ఆగమేఘాలపై 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ సర్కారు.. బీసీలు ఏండ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. బీసీల కోసం కేంద్రస్థాయిలో ఒక పథకాన్ని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. చట్టసభల్లో, ఉద్యోగ ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, క్రీమీలేయర్‌ను తొలగించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమరభేరి సదస్సుకు బీసీలు, కులసంఘాల ప్రతినిధులు భారీగా తరలిరావాలని కోరారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

## మహారాష్ట్ర లో బిజెపి విజయం పట్ల హర్షం

మోత్కూరు ప్రజా స్వేచ్ఛ
మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల మోత్కూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అధికారంలోకి వస్తామన్న సంకల్పాన్ని మరోసారి నిరూపించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, మహారాష్ట్ర రాష్ట్ర నాయకత్వానికి, కార్యకర్తలకు, మరాఠీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఘన విజయం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ సిద్ధాంతాలకు నిలువుటద్దంగా నిలిచిందని, మహారాష్ట్ర ప్రజలు చూపిన విశ్వాసానికి ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు.



## సమగ్ర కుటుంబ సర్వే ఈనెల ఆఖరికి పూర్తి

-కేఎల్ఆర్



ఎల్.బి.నగర్, ప్రజా స్వేచ్ఛ

సమగ్ర కుటుంబ సర్వేతో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వస్తాయని మహేశ్వరం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్కేఎల్ఆర్అన్నారు,కులగణనతో పేదలకు అధిక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొంటూ నవంబర్ 30 నాటికి సర్వే పూర్తి చేయాలని సీఎం సూచించినట్లు కేఎల్ ఆర్ తెలిపారు. ఆయన మహేశ్వరం లో శని వారం మీడియా తో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6 నుంచి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే – కులగణన పూర్తి కావొచ్చిందని లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ్టికి మహేశ్వరం నియోజకవర్గంలో దాదాపు 90% మేర ఇంటింటి సర్వే పూర్తి చేశారని కేఎల్ఆర్ తెలిపారు. అధికార యంత్రాంగం సెలవు దినాల్లోనూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని కిచ్చెన్న కితాబు ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు నవంబర్ 30 నాటికి సమగ్ర సర్వే పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహా పడిపూజ లో పాల్గొన్న ఆదిభట్ల చైర్మన్ నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ప్రజా స్వేచ్ఛ

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల శనివారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నాడు.అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని, స్వామి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని అన్నారు. జమ్మ వెంకటేష్ గురుస్వామి ఆదిభట్ల నుండి శబరిమలై కు పాదయాత్రగా నాలుగు సార్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని విచ్చేసిన సందర్భంగా ఆదిభట్ల అయ్యప్ప సేవా సమితి సన్నిధానం గురు స్వాములతో కలిసి వారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిభట్ల అయ్యప్ప సేవా సమితి సన్నిధానం గురు స్వాములు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సమ్ రెడ్డి మహిపాల్ రెడ్డి, తిరుమలరెడ్డి, శ్రీనివాస్ చారి, ప్రకాష్ గౌడ్ మరియు అయ్యప్ప భక్తులు గ్రామస్తులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు మన బాధ్యత.

మేడిపల్లి తహసీల్దారు షేక్ హసీనా



మేడిపల్లి, ప్రజా స్వేచ్ఛ

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరూ తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మేడిపల్లి తహసీల్దారు షేక్ హసీనా తెలిపారు.శనివారం నాడు మేడిపల్లి మండల తహసీల్దారు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఓటు హక్కు నమోదు కోరకు తమ తమ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు సెంటర్ లో బి.ఎల్.ఓ వద్ద తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు నడుస్తాయని తెలిపారు.

## మహారాష్ట్రలో గెలుపు తెలంగాణలో సంబరాలు



రంగారెడ్డి జిల్లా ప్రజా స్వేచ్ఛ

మహారాష్ట్ర లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడం తో రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడిగె రమాదేవి రవీందర్ గౌడ్ వారి నివాసంలో బానసంచకాల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు

# వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం ప్రజల విశ్వాసాన్ని చాటింది.

-ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ

చారిత్రాత్మక ఎన్నికల విజయంలో ప్రియాంక గాంధీ వాద్రా వయనాడ్ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారని, ఇది ఆమె రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రియాంక గాంధీ విజయం, సాంస్కృతిక వారసత్వం, విభిన్న సమాజానికి ప్రసిద్ధి చెందిన వాయనాడ్ ప్రజలు ఆమెపై ఉంచిన విశ్వాసాన్ని సూచిస్తుందని గుర్తు చేశారు. భారీ మెజారిటీతో ఈ కీలకమైన ఎన్నికల పోటీలో ప్రియాంక గాంధీ సాధించిన విజయం, ఆమె నాయకత్వంలోని ప్రతిధ్వనిని, కేరళ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆమె నిబద్ధతను హైలైట్ చేస్తుందని తెలిపారు. ఆమె విజయం ప్రతి పౌరుడి సంక్షేమంపై దృష్టి సారించే ప్రగతిశీల, సమ్మిళిత రాజకీయాలకు పెద్ద మద్దతును ప్రతిబింబిస్తుందని, ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం వంటి రంగాలలో తన ప్రచారంలో ప్రియాంక గాంధీ యువత సాధికారత, ఉద్యోగ కల్పన సామాజిక న్యాయం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని గుర్తు చేశారు. వయనాడ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి, జాతీయ పురోగతి నుండి స్థానిక సమాజాలు ప్రయోజనం పొందేలా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆమె వాదించారని తెలిపారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని, పార్లమెంటులో వారి వాణిని వినిపించేలా చూస్తానని ఆమె ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. తన విజయం తర్వాత ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, వయనాడ్ ప్రజలు తమకు అఖండమైన మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావం, పారదర్శకత, అభిరుచితో వారికి సేవ చేయాలనే తన నిబద్ధతను ఆమె పునరుద్ఘాటించారని తెలిపారు. విజయం తనది మాత్రమే కాదని, మార్పు, పురోగతి, సమానత్వంపై నమ్మకం ఉన్న ప్రతి వ్యక్తికి ఇది విజయం, వాయనాడ్ ప్రజల అభివృద్ధి, సాధికారత కోసం ఆమె పోరాడుతూనే ఉంటదని ఆమె అన్నట్లు తెలిపారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం కేరళలో కాంగ్రెస్ పార్టీ బలమైన ఉనికిని బలోపేతం చేయడం, భారతదేశంలోని దక్షిణ ప్రాంతంలో పార్టీ పెరుగుతున్న ప్రాబల్యానికి సంకేతమని తెలిపారు. ఇది రాష్ట్ర రాజకీయ దృశ్యంలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని కూడా సూచిస్తుందని, భారత రాజకీయాల భవిష్యత్తును రూపొందించడంలో ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. వాయనాడ్ ప్రజలు ఈ విజయాన్ని జరుపుకుంటున్న సమయంలో ప్రియాంక గాంధీ ఇప్పుడు పార్లమెంటులో తన కొత్త పాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని, ఇక్కడ ఆమె తన నియోజకవర్గాల ఆందోళనలను సమర్థవంతంగా పరిష్కరించేలా చూసుకుంటూనే దేశాభివృద్ధికి అర్థవంతంగా దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.



## మైత్రి విహార్ కాలనీ లో డ్రైనేజ్ వ్యవస్థ ను పరిశీలించిన కార్పొరేటర్



ప్రజా స్వేచ్ఛ

జలమండలి అధికారులతో కలసి మైత్రి విహార్ లోని భూగర్భ డ్రైనేజ్ పరిశీలించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ లో శని వారం కార్పొరేటర్ మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని మైత్రి విహార్ కాలనిలో జలమండలి అధికారులతో కలసి భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పరిశీలించారు,కాలనీలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట రామ్ రెడ్డి , సంక్షేమ సంఘం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి , ఏఎస్ మూర్తి,జలమండలి మేనేజర్ రాజు గారు,సూపెర్వైసోర్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నా

## చట్టాలపై అవగాహణ సదస్సు

-మాట్లాడుతున్న థర్డ్ ఏడిజె, ఫ్యామిలీ కోర్టు జడ్జ్ దుర్గ ప్రసాద్




నల్లగొండ ప్రజా స్వేచ్ఛ

శనివారం రోజున నల్గొండ పట్టణంలోని అరోర లీగల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్ న్యాయ కళాశాల ప్రిన్సపల్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నల్గొండ గారి సహకారంతో కళాశాలలో లీగల్ సర్వీసెస్ అథారిటిపై అవగాహణ కల్పించి న్యాయ సదస్సు నిర్వహించడమైనది, ఈ సదస్సులో థర్డ్ ఏడిజె మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జ్ దుర్గ ప్రసాద్ గారు మాట్లాడుతూ విద్యార్థులకి లీగల్ సర్వీసెస్ పై కోర్టు వ్యవహారాలపై విస్తృతమైన అవగాహన కల్పించారు, మరియు DLSA సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ బి.దీప్తి గారు, NALSA స్కీమ్స్ గురించి వివరిస్తూ, న్యాయవాద వృత్తిలో పాటించవలసిన నియమాలను క్లుప్తంగా వివరించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యాదగిరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ధనలక్ష్మి, శ్రీనివాస్, కళాశాల విద్యార్థులు, జిల్లా కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ అమర్ సింగ్ కు గౌరవ డాక్టరేట్



మేడిపల్లి, ప్రజా స్వేచ్ఛ

సమాజిక సేవా కార్యక్రమాల్లో విశేష సేవలను గుర్తించి ఫీల్ జాతి కూడా మున్సిపల్ మేయర్ అమర్ సింగ్ కు హెచ్ఎస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది.. నీ మేరకు శనివారం ఆయనకు ప్రశంసా పత్రం అందించి సన్మానించారు.. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో రంగప్రవేశం చేసిన అమర్ సింగ్.. తనవంతు సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేస్తూ వచ్చారు.. కార్పొరేటర్ గా ఉన్న ఆయన అనతి కాలంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ గా బాధ్యతలు చేపట్టారు.. ఇలా పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ.. అద్భుత ధైర్య సాహసాలను కనబర్చారు.. మేయర్ గా బాధ్యతలను చేపట్టిన అనంతరం వేగంగా అభివృద్ధి కార్యమాలను చేపట్టారు గత పాలనకు స్వస్తి పలికి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న అమర్ సింగ్ సేవలను గుర్తించిన యూనివర్సిటీ గౌరవ డాక్టర్ చెప్పిన ప్రకటించడం జరిగింది.. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని హెచ్ ఎస్ సీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను అందించారు.. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ బిషప్ ఆనంద్ కుమార్, సలహాదారు డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ గారిని కలిసి అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా నూతనంగా నియమితులైన శ్రీధర్ గారిని సచివాలయంలో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వసతి గృహాలలో స్కావెంజర్ల సిబ్బంది సంఖ్యను విద్యార్థులకు అనుగుణంగా పెంచాలని ఉన్న ఒక్కరిద్దరితో అన్ని పనులు చేయాలంటే ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని భోజనం వండేది వారే మరియు బాత్రూంలు శుభ్రం చేసేది వారే అవుతున్నారని, విద్యార్థుల సంఖ్య వంద మంది ఉంటే అందులో పని చేసే సిబ్బంది ఇద్దరు ముగ్గురే ఉంటున్నారని అన్ని పనులు వారే చేయడం చాలా భారంగా ఉంటుందన్నారు. మెస్ బిల్లులు జూలై నుంచి పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని జాజుల కోరారు.

## బిజినెస్

# బీఎండబ్ల్యూ సెడాన్ కారు ఎం5 ఆవిష్కరణ..
## రూ.1.99 కోట్లకు లభ్యం..!

జర్మనీ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ ఇండియా దేశీయ మార్కెట్లోకి స్పోర్ట్స్ సెడాన్ కారు ఎం5 కారును ఆవిష్కరించింది. 2025-బీఎండబ్ల్యూ ఎం5 (2025- కారు ధర రూ.1.99 కోట్ల (ఎక్స్ షోరూమ్) కు లభిస్తుంది. అయితే భారత్ మార్కెట్లో 'కంప్లీట్‌లీ బిల్ట్ అప్ యూనిట్ (సీబీయూ)గా వస్తున్నది. స్టాండర్డ్ 5 సిరీస్ కార్లలో 2025 బీఎండబ్ల్యూ ఎం5 అత్యంత దూకుడుగా ఉంటుంది. ఫ్రంట్‌లో లిప్ స్పాయిలర్‌తోపాటు బంపర్లు సమర్థవంతంగా రూపొందించారు. బీఎండబ్ల్యూ ఎం5 కారుకు ఫ్రంట్‌లో 20-అంగుళాల వీల్స్, రేర్‌లో 21-అంగుళాల వీల్స్ రాప్డ్ విత్ హై పెర్ఫార్మెన్స్ టైర్స్ ఉంటాయి. 2025 బీఎండబ్ల్యూ ఎం5 కారు 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో 4.4 లీటర్ల ట్విన్ టర్బో వీ8 ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ ప్రస్తుతం విద్యుద్దీకరించారు. బీఎండబ్ల్యూ ఎక్స్ఎం కారు నుంచి హైబ్రీడ్ సెటప్ తీసుకుని ఎం5 కారులో అమర్చారు. ఎం5 కారు వీ8 ఇంజిన్ గరిష్టంగా 577 బీహెచ్పీ విద్యుత్ వెలువరిస్తుంది. ఎలక్ట్రిక్ మోటార్ 773 బీహెచ్పీ పవర్ వెలువరిస్తుంది. హైబ్రీడ్ పవర్ ట్రైన్



717 బీహెచ్పీ విద్యుత్, 1001 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. కేవలం 3.5 సెకన్లలో 100 కి.మీ వేగంతో దూసుకెళ్తుంది. గరిష్టంగా గంటకు 250 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. పూర్తిగా ఎలక్ట్రిక్ మోటార్ 18.6 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ తో పని చేస్తుంది. 7.4 కిలోవాట్ల చార్జర్ తో బ్యాటరీ చార్జింగ్ చేస్తారు. ఎలక్ట్రిక్ వేరియంట్ గంటకు గరిష్టంగా 140 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎం5 కారు మల్టీ ఫంక్షనల్ సీట్లు, కొత్తగా రీ డిజైన్ చేసిన ఎం లెదర్ స్టీరింగ్ వీల్, హై ఎండ్ బోయర్స్ అండ్ విల్కిన్స్ డైమండ్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ఉంటాయి. కర్వ్డ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ డిస్‌ప్లే విత్ బీఎండబ్ల్యూ ఆపరేటింగ్ సిస్టమ్ 8.5 పవర్, క్విక్ సెలెక్ట్ నేవీగేషన్, ఎం లాప్ టైమర్, ఆప్టిమల్ పవర్ డెలివరీ కోసం బూస్ట్ కంట్రోల్ వంటి ట్రాక్ రెడీ వంటి ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం పార్కింగ్ అసిస్టెంట్ ప్లస్, సరౌండ్ వ్యూ కెమెరా అండ్ రివర్సింగ్ అసిస్టెంట్, పార్కింగ్ అసిస్టెంట్ ప్లస్, రివర్సింగ్ అసిస్టెంట్, ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్స్ మౌంట్స్, ఆప్షనల్ డ్రైవింగ్ అసిస్టెంట్ ప్రొఫెషనల్ ద్వారా ఎన్‌హాన్స్‌డ్ సెమీ అటానమస్ డ్రైవింగ్, యాక్టివ్ క్రూయిజ్ కంట్రోల్, స్టీరింగ్ అండ్ లేన్ కంట్రోల్ అసిస్టెంట్, క్రాస్ ట్రాఫిక్ వార్నింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

## అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్..
## 334.3 బిలియన్లకు పెరిగిన సంపద..!



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి

# విద్యార్థులకు ఇండిగో ఆఫర్

ఇండిగో.. విద్యార్థులకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. విమాన టికెట్‌పై 6 శాతం రాయితీతోపాటు 10 కిలోల అదనపు లగేజీకి అవకాశం ఇచ్చింది. కంపెనీ వెబ్‌సైట్, యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నవారికే ఆఫర్. విద్యార్థుల అకాడమి ఏడాదికి సంబంధించిన బుక్స్ అధికంగా ఉంటాయని, ఈ నేపథ్యంలో 10 కిలోల లగేజీ తీసుకుపోవడానికి అనుమతినిచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రత్యేక ఆఫర్ హైదరాబాద్‌తోపాటు గోవా, ముంబై, ఢిల్లీ, బెంగళూరుతోపాటు 80 రూట్లలో నుంచి నడిచే విమాన సర్వీసుల్లో అందుబాటులో ఉంటాయి. 12 ఏండ్లకు పైబడి స్కూల్/యూనివర్సిటీకి సంబంధించిన ఐడీ కార్డు ఉన్నవారికే ఈ ఆఫర్.




# జైస్వాల్ వరల్డ్ రికార్డ్!

పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటుతో తడబడినా, రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (90 బ్యాటింగ్‌బీ 193 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (62 బ్యాటింగ్‌బీ 153 బంతుల్లో, 4 ఫోర్లు).. ఆసీస్ బౌలర్లను నిస్సహాయులుగా చేస్తూ స్కోరుబోర్డును నడిపించారు. ఆటలో రెండు సిక్సర్లు బాదిన యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కలమ్ సరసన నిలిచాడు. 2014లో మెక్‌కలమ్ 33 సిక్సర్లు సాధించగా, ఈ ఏడాది అదే ఘనతను జైస్వాల్ అందుకున్నాడు. ఈ జాబితాలో మెక్‌కలమ్, జైస్వాల్ తర్వాతి స్థానాల్లో బెన్ స్టోక్స్ (26 సిక్సర్లు-2022), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (22 సిక్సర్లు-2005), వీరేంద్ర సెహ్వాగ్ (22 సిక్సర్లు- 2008) ఉన్నారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 67/7తో రెండో



రోజు ఆటను ఆరంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకే కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా (5/30) అయిదు వికెట్లతో విజృంభించాడు. హర్షిత్ రాణా (3/48) మూడు, మహ్మద్ సిరాజ్ (2/20) రెండు వికెట్లు పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్ (26బీ 112 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. స్టార్క్ మినహా అలెక్స్ కేరీ (21బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు), ట్రావిస్ హెడ్ (11బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు), మెక్‌స్వీని (10బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 46 పరుగలు ఆధిక్యం లభించింది. హేజిల్‌వుడ్ (7 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 1 ఫోర్)తో కలిసి స్టార్క్ 25 పరుగలు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌కు నమోదైన ఈ భాగస్వామ్యమే అత్యుత్తమం. అంతకుముంటు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 49.4 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (41బీ 59 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. రిషభ్ పంత్ (37బీ 78 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), కేఎల్ రాహుల్ (26బీ 74 బంతుల్లో, 3 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. జోస్ హేజిల్‌వుడ్ నాలుగు వికెట్లు, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, మిచెల్ మార్ష్ తలో రెండు వికెట్లు తీశారు.

## భారీ స్కోర్ దిశగా భారత్!

ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు.దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత ఓపెనర్లు ఆసీస్ గడ్డపై 100 ప్లస్ రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. భారత బ్యాటర్ల సాధికారిక బ్యాటింగ్‌తో ఆసీస్ బౌలర్లు తేలిపోయారు.



పిచ్ కూడా మారడంతో ఆసీస్ బౌలర్లకు కష్టమైంది. ఓపికగా ఆడిన భారత ఓపెనర్లు ఎలాంటి తప్పిదం చేయకుండా పరుగులు రాబట్టారు. సమన్వయంతో బ్యాటింగ్ చేసి ఆసీస్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ఈ ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ శతవిధాల ప్రయత్నించాడు. జట్టులో ఉన్న బౌలింగ్ ఆప్షన్స్ అన్నింటిని ఉపయోగించినా ఫలితం దక్కలేదు. చివరకు మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్‌తో కూడా బౌలింగ్ చేయించాడు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 218 పరుగులకు చేరింది. మూడో రోజు ఆటలో టీమిండియా రెండు సెషన్లు ఆడినా.. ఆసీస్ ముందు భారీ లక్ష్యం నమోదవుతోంది. అంతకుముందు 67/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు మిచెల్ స్టార్క్(112 బంతుల్లో 2 ఫోర్లతో 26), అలెక్స్ క్యారీ(31 బంతుల్లో 3 ఫోర్లతో 21) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రెండో రోజు వేసిన ఫస్ట్ ఓవర్‌లోనే బుమ్రా.. అలెక్స్ క్యారీని పెవిలియన్ చేర్చి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.

## స్పోర్ట్స్

## టీ20ల్లో 'హ్యాట్రిక్ సెంచరీ'..
### చరిత్ర సృష్టించిన తెలుగు క్రికెటర్




పొట్టి క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ మరో రికార్డు నెలకొల్పాడు. ఆకాశమే హద్దుగా ఆడుతున్న ఈ చిచ్చరపిడుగు టీ20ల్లో హ్యాట్రిక్ సెంచరీలతో రికార్డుల వీరుడిగా అవతరించాడు. దక్షిణాఫ్రికా గడ్డపై వరుసగా రెండు మ్యాచుల్లో శతకంతో రెచ్చిపోయిన తిలక్.. స్వదేశంలోనూ జోరు చూపిస్తూ వంద కొట్టేశాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పసికూన మేఘాలయా బౌలర్లను ఉతికేసిన ఈ తెలుగు కుర్రాడు హ్యాట్రిక్ సెంచరీ నమోదు చేశాడు. శనివారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన ఈ లెఫ్ట్ హ్యాండర్ తన విధ్వంసక ఇన్నింగ్స్‌తో 67 బంతుల్లోనే 151 పరుగులు బాదేశాడు.

**ఇవీ రికార్డులు**

పొట్టి ఫార్మాట్‌లో చెలరేగి ఆడే తిలక్ ఈ ఏడాది యమ స్పీడ్‌మీదున్నాడు. టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు బాదిన ఏకైక క్రికెటర్‌గా చరిత్రపుటల్లో నిలిచాడు. అంతేకాదు ప్రతిష్టాత్మక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 150 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా కొత్త రికార్డు లిఖించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 150కి పైగా స్కోర్ చేసిన రెండో భారత ఆటగాడిగా తిలక్ మరో రికార్డు సృష్టించాడు.




# పుష్ప-2 నుంచి మరో సాంగ్ నేడు విడుదల

మరికొన్ని రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. ఇదిలావుంటే మూవీ నుంచి ఐటం సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. కిస్సిక్ అంటూ ఈ సాంగ్ రాబోతుండగా.. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన ఆ అంటే అమలాపురం, రింగ రింగా, ఊ అంటావా మావ సాంగ్‌లను మించి ఈ పాట ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఫుల్ సాంగ్‌ను నవంబర్ 24న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.



# రచ్చ లేపుతున్న రన్ రాజా రన్ బ్యూటీ.

శర్వానంద్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీ అంటే.. చెప్పే సినిమా రన్ రాజా రన్ సినిమా ఒకటి. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో శర్వానంద్ తో కలిసి నటించిన హీరోయిన్ గుర్తుందా.? ఆ చిన్నదాని పేరు సీరత్ కపూర్. రన్ రాజా రన్ సినిమాతోనే ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆ తర్వాత 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. కానీ ఆ సక్సెస్ అందుకోలేకపోయిందిఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది.అయితే ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాధ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. కానీ అక్కడ బాగానే క్లిక్ అయ్యింది ఈ భామ. నటిగానే కాదు బాలీవుడ్ లో డాన్స్ కొరియోగ్రాఫర్ గానూ రాణిస్తుంది. సీరత్ మంచి డాన్సర్ కూడా.. సీరత్ తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ అమ్మడు తెలుగులో కనిపించకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశపడుతున్నారు. కానీ సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే రచ్చ అంత ఇంత కాదు.


# అతను పక్కనుంటే ప్రపంచాన్ని గెలుస్తా

తమన్నా పీకలలోతు ప్రేమలో ఉన్నారు. బాలీవుడ్ నటుడు విజయ్‌వర్మతో ఆమె గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఆమె అధికారికంగా కూడా ధృవీకరించారు. కానీ.. పెళ్లి గురించి మాత్రం ఇప్పటివరకూ స్పందన లేదు. ఇదిలావుంటే.. ఈ జంట వచ్చే ఏడాది వివాహం చేసుకోనున్నారనేది బాలీవుడ్ న్యూస్. సాధారణంగా కొత్తగా పెళ్లాడిన బాలీవుడ్ ప్రేమజంటలు ముంబైలోని బాంద్రా సీ ఫేసింగ్ అపార్ట్‌మెంట్లు కొంటూ ఉంటారు. తమన్నా, విజయ్‌వర్మలు కూడా బాంద్రాలో సౌకర్యవంతమైన అపార్ట్‌మెంట్స్ కోసం సెర్చింగ్‌లో ఉన్నారనేది బీటౌన్ టాక్. ఇటీవల తన ప్రేమ వ్యవహారం గురించి తమన్నా మాట్లాడుతూ 'విజయ్ రాకతో నా లైఫ్ మారిపోయింది. తను పక్కనుంటే ప్రపంచాన్ని సైతం గెలవగలను అనిపిస్తుంది. తన నిజాయితీ అంటే నాకిష్టం..' అంటూ చెప్పుకొచ్చింది తమన్నా. మరి వచ్చే ఏడాది పెళ్లంటూ వస్తున్న వార్తలపై ఈ జంట ఎలా స్పందిస్తారో చూడాలి.



# వారి ప్రేమకు వారధి నేనే

ఆయన మాట్లాడుతూ 'శోభితా అద్భుతమైన నటి. ఓ సినిమాలో ఆమె యాక్టింగ్ బాగా నచ్చింది. దాంతో వెంటనే ఫోన్ చేసి అభినందించా. ఆ తర్వాత తను హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఇంటికి రమ్మని ఆహ్వానించాను. మా ఇద్దరి మధ్య సినిమాలతో పాటు జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి. ఆ సమయంలో చైతన్య అక్కడకు వచ్చాడు. అప్పుడే వారిద్దరికి తొలి పరిచయం ఏర్పడింది. ఓరకంగా నావల్లే వాళ్లిద్దరూ కలిసారనుకుంటున్నా (నవ్వుతూ)' అన్నారు నాగార్జున. ఇదిలా వుండగా పెళ్లి కోసం అక్కినేని ఫ్యామిలీ ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని సమాచారం. సినీ తారలు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల డిసెంబర్ 4న పెళ్లిపీటలెక్కబోతున్న విషయం తెలిసిందే. అన్నపూర్ణ స్టూడియో వేదికగా ఈ జంట వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. తాజాగా ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనయుడు నాగచైతన్య-శోభితా ధూళిపాళ్ల ప్రేమాయణం గురించి ఆసక్తికరమై విషయాలను వెల్లడించారు అగ్ర నటుడు నాగార్జున. వారి ప్రేమకు తాను వారధిగా వ్యవహరించానని సరదాగా చెప్పుకొచ్చారు. శోభితా అద్భుతమైన నటి అని, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు అంటే ఎంతో గౌరవమని కాబోయే కోడలిని మెచ్చుకున్నారు నాగార్జున.





# 'విరుపాక్ష' దర్శకుడితో కొత్త సినిమా ప్రారంభించిన నాగ చైతన్య

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ సినిమా చేయబోతున్నాడు. నేడు నాగ చైతన్య పుట్టినరోజు కానుకగా ఈ ప్రాజెక్ట్‌ను ఆఫీషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఎన్‌సీ24 అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోబోతున్నారని టాక్ నడుస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బోగవల్లి ప్రసాద్‌తో పాటు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.మరోవైపు గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492